పంటల పై గజ దాడులు

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని పలుకుమానుపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో సుమారు ఏడు ఏనుగుల గుంపు పంట పొలాలపై స్వైర విహారం చేసింది. తమిళనాడు వైపు నుంచి వచ్చిన ఏనుగులు టమాటా, వరి, బీన్స్ పంటలను అందిన కాడికి తిని తొక్కి ధ్వంసం చేశాయి. సుమారు 5 ఎకరాల్లో ఏనుగుల గుంపు బీభత్సం సృష్టించింది. ప్రస్తుతం ఏడు ఏనుగుల గుంపుతో పాటు రామకుప్పం మండలం ననియాల అటవీ ప్రాంతం నుంచి వచ్చిన 2 ఏనుగులు చిగురుగుంట మైన్స్ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. అటవీ సమీప గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏనుగులు ప్రస్తుతం చిగురుగుంట నడిపి ప్రాంతంలో సంచరిస్తున్నాయని రైతుల అప్రమత్తంగా ఉంటూ ఏనుగుల గురించి అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. అటవీశాఖ సిబ్బంది గోవిందప్ప, వారి బృందం పంట పొలాల సందర్శించి నష్టంపై అంచనా వేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ఏనుగుల సమాచారం అందిన వెంటనే తమకు తెలిపాలని కోరారు.

ఏనుగుల దాడిలో ధ్వంసమైన టమాటా పంట

సిఐటియు ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి
వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

సిఐటియు ఆలిండియా మహాసభలు ఈనెల 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో 5 రోజులు పాటు జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని సోమవారం చిత్తూరులోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వాల్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, మాజీ కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తున్న కార్మికుల పక్షపాతి సిఐటియు ఆలిండియా మహాసభలు మొదటిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నాయని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, బిల్డింగ్ సంక్షేమ బోర్డు పునరుద్ధించాలని, స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డైలీ వేజ్ కార్మికులను, రెగ్యులరైజ్ చేయాలని, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటితరంగా కార్మికులందరికీ సంక్షేమ పథకాల అమలు చేయాలన్నారు. విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కనీస పెన్షన్ నెలకు 9000 ఇవ్వాలని, ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జనవరి 4న విశాఖలో జరిగే భారీ బహిరంగ సభ, ప్రదర్శనలో జిల్లా నుండి అత్యధికంగా కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా నాయకులు గంగ, అయ్యప్ప, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సిఐటియు ఆలిండియా మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పైలెట్ ప్రాజెక్టుగా లీన్ కన్‌స్ట్రక్షన్స్ : మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'మున్సిపాలిటీల్లో మొదటగా ఒకచోట పైలెట్ ప్రాజెక్టుగా లీన్ కన్‌స్ట్రక్షన్స్ చేపడతామని, మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనులకు వినియోగించుకుంటాం' అని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. తిరుపతి ఐఐటి కాలేజీ 8వ ఇండియన్ లీన్ కన్‌స్ట్రక్షన్ కాన్ఫరెన్స్ రెండో రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ, లీన్ కన్‌స్ట్రక్షన్ సభ్యులు, ప్రొఫెసర్లు ఘన స్వాగతం పలికారు. ఐఐటిలోని టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌ను పరిశీలించి టెక్నాలజీ వినియోగంపై అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో వృథా సమయాన్ని తగ్గించడంతో డబ్బు ఆదా అవుతుందన్నారు. నిర్మాణరంగ ప్రాజెక్టులు సకాలంలో, మంచి నాణ్యతతో పూర్తవుతాయన్నారు. మున్సిపల్, పట్టణాభివృద్ధిలో ఈ పని విధానం చాలా సందర్భోచితంగా ఉపకరిస్తుందన్నారు. ఐఎల్‌సిఇ ప్రయత్నాలను అభినందిస్తున్నాన్నారు. మూడు రోజుల పాటు జరిగే సెమినార్‌లో పలు అంశాలపై చర్చించి ఉపయోగకరమైన ఫలితాలను సాధించాలన్నారు.

బాంబు బెదిరింపులు చేస్తుంది ఎవరు..?

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతిలోని రెండు హోటళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. పోలీసులు అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతి కపిలతీర్థం సమీపంలోని రాజ్ పార్క్ హోటల్‌కు గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్ ద్వారా హోటల్‌ను ఆర్డీఎక్స్ తో పేల్చేస్తామంటూ సమాచారం ఇచ్చారు. దీంతో హోటల్ యజమాన్యం అలిపిరి పోలీసులకు విషయాన్ని తెలియజేశారు. అప్రమత్తమైన పోలీసులు, అలిపిరి ఎస్పై అజిత ఆధ్వర్యంలో బాంబు స్క్వాడ్ ముమ్మర తనిఖీలు చేపట్టారు. సంబంధిత హోటల్ నిత్యం వేలాది మంది భక్తులు తిరగాడే కపిలతీర్థంకు అత్యంత చేరువలో ఉండడంతో అటు పోలీసులు ఇటు భక్తులు ఆందోళన చెందారు. అయితే ఇది ఆకతాయిలు చేస్తున్న పనా? కాదా? అన్నది పోలీసులు తేల్చకపోవడం గమనార్హం. గతంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగానూ ఇదే విధమైన మెయిల్స్ వచ్చాయి. అయితే మెయిల్‌కు కారకులైన వారిని ఇంతవరకూ అరెస్టు చూపలేదు.

ఆలయ పరిసరాల్లో ఈవో తనిఖీలు

తనిఖీలు చేస్తున్న ఆలయ ఈవో

ప్రజాశక్తి- ఐరాల: శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కార్యనిర్వాహనధికారి పెంచల కిషోర్ బస్టాండు, ఉచిత డార్మెటరీ హాల్‌లో శానిటేషన్‌పై తనిఖీలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భక్తుల రద్దీ, వర్షాలు ప్రభావం దృష్టిలో ఉంచుకొని శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. డార్మెటరీ హాల్‌లో సౌకర్యాలపై భక్తులను ఆరా తీశారు, అయ్యప్ప స్వాములు భక్తులు బస్సులు నిలిచి ప్రాంతంలో చెత్తను అప్పటికప్పుడే క్లీన్ చేసే విధంగా శానిటేషన్ సిబ్బందికి సూచించారు.

తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎంపిడిఓ

పద్మపరస్సు వద్ద ఉన్న పెద్ద కాలువను సందర్శిస్తున్న ఎంపీడీవో

ప్రజాశక్తి - కార్వేటినగరం: దిత్వా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. సోమవారం పద్మసరస్సు ఎస్టీ కాలనీ, అలాగే అటవీ ప్రాంతం నుంచి చెరువుకు వచ్చే పెద్దవాగు కాలువను సిబ్బందితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తుపాన్ తీవ్రతను బట్టి ప్రజలు అనవసరంగా బయటకు వెళ్ల కూడాదని హెచ్చరించారు. ఏదైనా ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అదేవిధంగా చెరువులు, కాలువలు వరద నీటిఉధృతి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని ఎవరు వాగుల వద్దకు వెళ్ల కూడదని సూచించారు. అనంతరం కార్వేటినగరం బీసీ కాలనీలో ఓవర్ హెడ్‌ట్యాంకు పరిస్థితిని పరిశీలించారు. కాలనీవాసులకు సురక్షితి మంచినీటిని అందించాలని కార్యదర్శి శెల్విని ఆదేశించారు. వారి వెంట డిప్యూటీ ఎంపీడీవో మధుసూధన్, పీఆర్ ఏఈ దినేష్, కార్యదర్శులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో

చిత్తూరు బాలురు జట్టు విజయం

ప్రజాశక్తి- పలమనేరు: స్థానిక ఎస్‌విసిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బేస్బాల్ బాలుర విభాగానికి చెందిన ఫైనల్ పోటీలో చిత్తూరు, కడప జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ పోటీలో చిత్తూరు బాలురు జట్టు గెలుపొందింది. బాలికల విభాగంలో చిత్తూరు, కడప జట్లు తలపడి కడప జట్టు ఫైనల్‌లో గెలుపొందిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

డిడిఎన్‌ఎస్ ద్వారా అర్చకులకు భృతి

ఎండోమెంట్ సహాయ కమిషనర్ చిట్టెమ్మ

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): జిల్లాలో ఆర్థిక పరిపుష్టిలేని వివిధ ఆలయాలకు ధూపదీప నైవేద్యం స్కీం ద్వారా ఆర్థిక సహాయం అందించటం జరుగుతోందని, ఈ స్కీమ్ ద్వారా ప్రతినెలా విడుదల చేయబడుతున్న మొత్తం దేవదాయశాఖ ప్రధాన కార్యలయం నుంచి నేరుగా సంబంధిత ఆలయ అర్చకుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందని ఎండోమెంట్ సహాయ కమిషనర్ చిట్టెమ్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ధూప దీప నైవేద్యం స్కీం ద్వారా భృతి పొందుతున్న అర్చకులందరూ ఈనెల 6న చిత్తూరు పట్టణం పొన్నియమ్మ గుడివీధిలో గల శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకంతో పాటు వారు గుడిలో ధూపదీప నైవేద్యం సమర్పిస్తునట్లు సంబంధిత టెంపుల్ ఇన్స్పెక్టర్, ఈవో, వీఆర్వోచే ధృవీకరించబడిన ధృవపత్రంలో హాజరు కావలసినదిగా తెలియజేశారు. సమావేశానికి హాజరుకాకుంటే వారు ధూపదీప నైవేద్యం సమర్పించుట లేదని భావించి వారికి డిడిఎన్ఎస్ ద్వారా జమ అవుతున్న భృతిని నిలుపుదల చేయుటకు దేవదాయశాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించబడునని తెలిపారు.

ప్రజాఫిర్యాదుల పరిష్కారంలో...

అలసత్వం చేయకండి.. కలెక్టర్

పిజిఆర్‌ఎస్‌కు 232 వినతులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఓ మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్‌ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మొత్తంగా 232 అర్జీలు అందగా అందులో రెవెన్యూ, సర్వే శాఖకు సంబంధించి 166, పోలీసుశాఖ 7, పంచాయతీరాజ్ 4, ఎండోమెంట్ 1, డిపిఓ 4, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 4, డిఆర్‌డిఏ 21, సివిల్ సప్లై 3, ఏపీ ఎస్పీడీసీఎల్ 1, సర్వశిక్ష అభియాన్ 4, పశు సంవర్ధక శాఖ 2, గృహనిర్మాణ సంస్థ 2, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 2, డిఎంహెచ్ఓ 1, ఐసిడిఎస్ 2, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 3, వాటర్ రిసోర్సెస్ 3.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

త్వరగా సమస్యలు పరిష్కరించండి : ఎస్పీ

చిత్తూరు అర్బన్: ప్రజాఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పి తుషార్ డూడి ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పనిచేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు ఎస్పి , అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, అడ్మిన్ ఇంచార్జ్ ఎస్ఆర్.రాజశేఖరరాజు, చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యమని ఎస్పి తెలిపారు. ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. మొత్తం 31 ఫిర్యాదులు అందగా బైక్ దొంగతనం 1, చీటింగ్ 1, కుటుంబ తగాదాలు 7, వేధింపులు 1, ఇంటి తగాదాలు 2, భూ తగాదాలు 8, డబ్బు తగాదాలు 4, దొంగతనం 1, ఆస్తి తగాదాలు 6.

అర్జీదారుల సమస్యలు వింటున్న ఎస్పీ తుషార్ డూడి

వేగంగా పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారం

చిత్తూరు అర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందే వినతులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజాసమస్యలను సావధానంగా విని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజలు అందించిన వినుతులపై క్షేత్రస్థాయిలో పరిశీలనచేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం 2, ప్రజారాజ్య విభాగం 2, టిడ్కో గృహాలు 2 చొప్పున మొత్తం ఆరు వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

అర్జీలు స్వీకరించిన కడ పీడీ

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కడ పీడీ

ప్రజాశక్తి- కుప్పం

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కడ పీడీ వికాస్ మర్మత్ ప్రజల నుంచి 12 వినతులు స్వీకరించి ప్రజల సమస్యలను సావదానంగా విన్నారు. సోమవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పీడీకి తమ సమస్యలు అర్జీలు రూపంలో తెలియజేసేందుకు జనం తరలివచ్చారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే సంబంధిత శాఖ అధికారులను సమస్య పరిష్కరించాలంటూ పీడీ ఆదేశిస్తున్నారు. డీఈలు గురువారెడ్డి, పురుషోత్తం, తహశీల్దార్ చిట్టిబాబు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమలలోని 1,2, సచివాలయాను డిప్యూటీ ఎంపీడీవో (జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి) శ్రీనివాసులు రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. హౌసింగ్, వైద్య, రెవెన్యూ ఇతరశాఖల పనితీరును గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పింఛన్ల పంపిణీ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ఫేషియల్ యాప్ కచ్చితంగా వేయాలని ఇన్, అవుట్ రెండు కూడా సమయపాలన పాలించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని తెలిపారు. హౌసింగ్ ఏఈ మణికంఠ, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, ఏఎన్ఎం లోహిత, వీఆర్వో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ


చిత్తూరులో..


యాదమరిలో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ప్రతినెలా 1వ తేదీ వస్తే అవ్వతాతల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. ఎమ్మెల్యే సోమవారం చిత్తూరు నగరపాలక పరిధిలో 20వ వార్డు కాజూరులో ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానికంగా ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, కార్పొరేటర్ అశోక్ పాల్గొన్నారు.

సోమల: మండలంలో అన్ని పంచాయతీలలో సచివాలయ ఇతరశాఖల సిబ్బంది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వృద్ధులు, వికలాంగులు వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఉదయం 6 గంటల నుంచే సచివాలయ సిబ్బంది గ్రామాలకు చేరుకొని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారుడికి పింఛన్లను అందజేశారు. వల్లిగట్ల పంచాయతీ అగ్రహారంపల్లె గ్రామంలో టిడిపి నేతలు విశ్వనాథ్, శ్రీధర్ పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

యాదమరి: మండలంలోని జంగాపల్లిలో సోమవారం 259 మంది లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ సామాజిక పింఛన్లు పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ అందజేశారు. మండల అధ్యక్షులు మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి రబీ, కాణిపాకం ఆలయం బోర్డు ఛైర్మన్ మణి నాయుడు, సింగల్ విండో అధ్యక్షులు చిత్రనాయుడు, ఎంపీడీవో వీరేంద్ర, తహశీల్దార్ పార్థసారథి పాల్గొన్నారు.

రొంపిచర్ల: పులిచెర్ల మండలం ఈ.రామిరెడ్డిగారిపల్లె గ్రామంలో సోమవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పులిచెర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యల గురించి అడిగి సత్వర పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. సింగిల్ విండో చైర్మన్ లెక్కల ధనంజయ నాయుడు, నాయకులు కుమార్‌రెడ్డి, మహేష్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

బంగారుపాళ్యం: పేదలకు భరోసా ఎన్టీఆర్ పింఛన్లు అని మాజీ జడ్పిటిసి కళావతి మహేంద్ర అన్నారు. సోమవారం మండలంలోని గుండ్ల కట్టమంచి గ్రామంలోఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి గిరిజ ఆధ్వర్యంలో జరిగింది. సోమవారం 92 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్టు ఎంపీడీవో మహేష్ తెలిపారు.

గంగాధర నెల్లూరు: రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ముక్కలతూరు పంచాయతీ మిట్ట దళితవాడ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు స్వామిదాస్, సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కోదండ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా తూగుండ్రం గ్రామపంచాయతీలో పెన్షన్లు పంపిణీ చేశారు. టిడిపి నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి శాంత్ కుమార్, జిల్లా టిఎన్ టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం పాల్గొన్నారు.

కుప్పం: కుల మత రాజకీయాలకతీతంగా అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, పికేయం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలో అనేక చోట్ల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. మండలం కంగుంది ఎస్సీ ఎస్టీ కాలనీలో పింఛనుదారులకు పింఛన్‌తోపాటు తిరుమల లడ్డూలను అందజేశారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్ పాల్గొన్నారు.

కుప్పంలో..

వి కోట : మండల కేంద్రమైన వి కోటలోని మసీదు వీధిలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అక్మల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులకు వికలాంగులకు పింఛన్లను అందజేశారు.

తవణంపల్లి: అరగొండ గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు టిడిపి నాయకులు రఘు, పాలేటి ప్రకాష్, డి.శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.

రామకుప్పం: మండలంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు సోమవారం కూటమి నేతలు పాల్గొని పంపిణీ చేశారు. అలాగే కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు 49 రకాల రక్త పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. రాష్ట్ర నేతల మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద్ రెడ్డి, ఆంజనేయరెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, జనసేన హరీష్ పాల్గొన్నారు.

తవణంపల్లిలో..

ఆహార నియమాలతోనే ఆరోగ్యం

ఎంపీడీవో సివిఎస్.ప్రసాద్

ప్రజాశక్తి- సోమల: నేటి సమాజంలో ప్రజలు తీసుకునే ఆరోగ్యవంతమైన ఆహారంతోనే వారి ఆరోగ్యం ముడిపడి ఉందని ప్రతి ఒక్కరూ వంటనూనె, చక్కెర, వేపుళ్లను తక్కువగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని ఎంపీడీవో సివిఎస్.ప్రసాద్ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీశక్తి భవన్లో వెలుగు సిబ్బందికి నిర్వహించిన మన ఆరోగ్యం మన చేతుల్లో కార్యక్రమంలో భాగంగా మారుతున్న కాలంతోపాటు చిన్న పిల్లలు అధిక ఫీసి మోతాదు కలిగిన పదార్థాలను ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి సూపర్వైజర్ హరిత వివరించారు. పిల్లలకు ఐస్ క్రీమ్, స్వీట్లు పిజ్జా, బర్గర్ వంటి జంక్ ఫుడ్ను ఆహారంగా ఇవ్వకూడదని, తాజా పళ్ళు, పప్పు ధాన్యాలను అందించడం ద్వారా చిన్నారుల పౌష్టికాహారాన్ని స్వీకరించి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఏపిఎం శివ, సీసీలు సంఘమిత్రలు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: కోటి సంతకాలతో ప్రభుత్వానికి కనువిప్పు కావాలని జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉపసర్పంచ్ కామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయాల్సిన మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో కొనసాగించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని దానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కోటి సంతకాల సేకరణను చేపట్టిందని దీనివలన సామాన్యులకు వైద్య విద్య అందక చాలా నష్టపోతారని అన్నారు. గత ప్రభుత్వంలో 17 కళాశాలలో ప్రారంభించగా వాటిని కొనసాగించకుండా ప్రస్తుత అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సంపన్నులకు కొమ్ముగాసే కళాశాలను వారి కట్టబెట్టుతున్నారని దీనివలన పేదలకు వైద్యవిద్య దూరమవుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు దత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సర్దార్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, నాయకులు జగదీష్, కులశేఖర్, మోహన్ పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్ సందర్శించిన విజయ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మహిళా ఉపాధ్యక్షురాలు ఎం.విజయ సోమవారం ప్రత్యేకంగా సందర్శించారు. హాస్టల్లో ఉన్న విద్యార్థుల చదువు, భద్రత, ఆరోగ్య పరిస్థితులపై ఆమె ప్రత్యక్షంగా సమీక్ష చేపట్టారు. విద్యార్థుల అవసరాలను వార్డెన్ మురళి ఆమెకు వివరించారు. శుభ్రమైన తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్, చలికాలంలో విద్యార్థుల వేడినీటి ఉపయోగించేందుకు సోలార్ ప్లాంట్ అవసరం ఉన్నట్లు తెలియజేశారు. దీనికి వెంటనే స్పందించిన విజయ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన మొత్తం ఖర్చును తన వంతు సహాయంగా వెంటనే అందిస్తానని భరోసా ఇచ్చారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి చదువు, సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు.

వైసీపీ నేతల విమర్శలకు

తెలుగు తమ్ముళ్ల కౌంటర్

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మున్సిపల్ పరిధిలో గత రెండు రోజులుగా జరుగుతున్న అధికార ప్రతిపక్ష పార్టీ నేతల విమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా పడిన అంశంపై చెలరేగిన ఈ వ్యవహారం ఇరు పార్టీల నేతల వాదోపవాదాలకు కారణమైంది. ఇది ఇలా ఉండగా ఆదివారం వైసీపీ నేతలు చేసిన విమర్శలను తిప్పికొడుతూ తెలుగు తమ్ముళ్లు సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రజాసమస్యలపై దృష్టి సారించకుండా తమ స్వప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని విమర్శించారు. టిడిపి నేతలపై అసత్య ఆరోపణలు చేస్తే వాటిని తిప్పికొట్టడమే గాక వైసిపి నేతల అవినీతి భాగోతాన్ని బయట పెడతామని వారు హెచ్చరించారు. ఇకనైనా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సారించాలి గాని ఇలాగే కొనసాగితే ఏ అంశంలోనూ తాము వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేశారు. నాయకులు ఆర్బిసి కుట్టి, సుబ్రహ్మణ్యం, గౌడు, నాగరాజు, కృష్ణమూర్తి గౌడు, ఖాజా, రూపేష్, శ్రీధర్, మదన్ తదితరులున్నారు.

మహిళకు ఆర్థికసాయం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: ఇళ్లు కూలిన పేద మహిళలకు జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ ప్రభుత్వ తరపున ఆర్థికసాయం అందించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా మండలం యనమలమంద కాలనీలో పేదరికత మహిళ భారతి ఇల్లు కూలిపోయింది.

విషయాన్ని జీడీ నెల్లూరు ఎస్సీ సెల్ టీడీపీ కార్యదర్శి మరకాల కుప్ప సుధాకర్ ఎమ్మెల్యే దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వారి స్పందించి ఆమెకు సోమవారం పాలసముద్రంలో రూ.50వేలు ఆర్థిక సహాయం చెక్కును అందించారు.

పూజా సామగ్రి వితరణ

ప్రజాశక్తి - కార్వేటినగరం: స్కంధ పుష్కరిణి సమీపంలో కుమారగిరిపై వెలసి ఉన్న వళ్లీదేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయానికి రామిశెట్టి కుటుంబ సభ్యులు రాజశేఖర్, మధు జ్యోతి వారి తల్లిదండ్రులు కుసుమకుమారి, సుభాష్ చంద్రబోస్ వారి జ్ఞాపకార్థం ఆలయానికి సుమారు రూ.15 వేలు విలువ చేసే పూజా సామగ్రిని వితరణ చేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి దాతలకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసి ఆశీర్వచనలు అందించారు. ఆలయ అధ్యక్షుడు రాజశేఖర్, ఆలయ అర్చకులు హరి పలువురు పాల్గొన్నారు.

మురగేష్ను పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి మండలం పేరకూర్ హరిజనవాడకు చెందిన సీనియర్ దళిత నాయకులు మురగేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ స్వగృహానికి చేరుకుని మురగేష్ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ఎలవేళల పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండల అధ్యక్షులు మొరార్జీ యాదవ్, ప్రధానకార్యదర్శి రవీ, పిఏసిఎస్ అధ్యక్షులు చిత్రనాయుడు, తెలుగు యువత అధ్యక్షులు గుణ రాయల్ పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: తమిళ్ కార్తీక మాసంను పురస్కరించుకుని సోమవారం మండలంలోని మొగిలి గ్రామంలో శ్రీ స్వయంభు వెలసియుండు కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అఖండ -2
విజయవంతం కావాలని పూజలు

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో సోమవారం హీరో నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 చిత్రం విజయం కావాలని బాలకృష్ణ అభిమానుల సంఘం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడాపోటీలు

బ్యాటింగ్ చేసిన ఎంఈఓ విజయ కుమారి
త్రో బాల్ను ప్రారంభించిన ఎంఈఓ

ప్రజాశక్తి- సోమల

మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం పది గంటల ప్రాంతంలో మండల స్థాయిలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రో బాల్ క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 32 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా క్రికెట్ పోటీలను ఎంఈఓ విజయకుమారి, త్రోబాల్ పోటీలను ఎంఈఓ శివరత్నమ్మ ప్రారంభించారు. హోరాహోరీగా సాగిన క్రీడాపోటీలలో నంజంపేట జట్టు క్రికెట, త్రో బాల్ పోటీలలో విజేతలుగా నిలిచారు. సోమల జట్టు రెండు క్రీడా పోటీలలో రెండో స్థానంలో నిలిచారు. పోటీలో గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయిలో త్వరలో నిర్వహించే క్రీడాపోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఎంఈఓలు తెలిపారు. కాగా క్రీడా పోటీలను పాఠశాల విద్యార్థులు తిలకిస్తూ ఉపాధ్యాయులు ఉల్లాసంగా ఆడేందుకు కేరింతలు వేస్తూ వారిని ప్రోత్సహించారు. ప్రధానోపాధ్యాయులు హేమ సుధాకర్, ఇందిరాంబ, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, శ్రీనివాస్, పృథ్వీరాజ్, హారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన కేశవ్ పిళ్ళైను 1995-96 విద్యా సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఇక్కడే ఉన్నత పాఠశాలలో ఆయన ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రోజుల్లో చదువుకున్న పూర్వపువిద్యార్థులు పాఠశాలలో సమావేశమై కేశవ్ పిళ్లైకు శాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు కోరిక మేరకు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారంగా రూ.33వేలు అందించారు. 29 ఏళ్ళ తర్వాత స్నేహితులు కలవడంతో కొంత సమయం చిన్ననాటి జ్ఞాపకాలు మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు.

ముస్లిం ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులుగా కబీర్

ప్రజాశక్తి- యాదమరి : అఖిల భారత ముస్లిం పస్మంద ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులుగా వైఎస్సార్సీపీ సీనియర్ నేత కబీర్ బాష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులో ఇటీవల జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కబీర్ చేసిన సేవలను గుర్తించి, జాతీయ స్థాయిలో ఆ సంస్థను ముందుకు నడిపించే భాధ్యతలను అప్పగించారు. గత కొంత కాలంగా సంస్థలో వివిధ హోదాల్లో పనిచేసిన కబీర్, పస్మండ ముస్లింలోని వెనుకబడిన వర్గాల విద్య, సామాజిక, రాజకీయ సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. పస్మడ ముస్లింల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కబీర్ ఎన్నిక పట్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్, జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షులు కొనాపల్లి మనోహర్ హర్షం వ్యక్తం చేశారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు వద్ద బైక్ను టిప్పన్ ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక బొమ్మిదొడ్డి రోడ్డు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద బైక్ పై వెళ్తున్న పలమనేరుకు చెందిన గౌతమ్ కుమార్ని టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతని తలకు బలమైన గాయాలు కావడంతో గౌతమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పలమనేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో

ఇద్దరు నిందితులకు ఐదేళ్లు జైలు శిక్ష

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కో ముద్దాయికి రూ.3లక్షల చొప్పున జరిమానా విధించిన తిరుపతి స్పెషల్ ఆర్ఎస్ఎస్ కోర్ట్ జడ్జ్ నరసింహమూర్తి తీర్పు ఇచ్చారు. సదుం మండలానికి చెందిన ముద్దాయిలు పగడాల వెంకటరమణ, మల్లెల హరినాథ ఇద్దరు కలిసి మరికొంత మందితో అక్రమంగా ఎర్రచందనం రవాణా చేసేవారు. ఈ క్రమంలో 2018 జనవరి 25న అప్పటి రొంపిచెర్ల ఎస్ఐ నాగార్జున రెడ్డి అందిన సమాచారం మేరకు సిబ్బంది దండపంటి తోపు క్రాస్ వద్ద వాహన తనిఖీలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఎర్రచందనం దుంగలను ఒక కారులో వేసుకొని అదే మార్గాన వస్తున్న ముద్దాయిలు పోలీసు వారిని చూసి కారు ఆపి పారిపోవడానికి ప్రయత్నించగా ఎస్ఐ, సిబ్బంది నిందితులలో ఇద్దరినీ పట్టుకోగా మిగతా ముగ్గురు నిందితులు పారిపోవడం జరిగింది. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి వారి నుండి 6 ఎర్రచందనం దుంగలను, కారును స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించడం జరిగింది. విచారణ పూర్తికావడంతో సోమవారం తిరుపతి స్పెషల్ ఆర్ఎస్ఎస్ కోర్టు జడ్జి ఏ.నరసింహమూర్తి తీర్పు వెలువరించారు. దీంతో నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కో ముద్దాయికి 3 లక్షల చొప్పున మొత్తం రూ.6 లక్షల జరిమానా విధించారు.

8న వాహనాల వేలం

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేర్ ఎక్సైజ్ స్టేషన్లో ఈనెల 8న వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పలమనేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భాగ్యలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. చిత్తూర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాలు మేరకు అస్సిసింట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.కృష్ణకిషోర్ రెడ్డి వారిచే ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్లో ఈనెల 8వ తేదీ బహిరంగ వేలం నిర్వహించబడునని తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు 8వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సంబంధిత రుసుంను చెల్లించి, వేలంలో పాల్గొనాలని అన్నారు. ఇతర వివరాలు కొరకు స్టేషన్లో సంప్రదించగలరని తెలియజేశారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో

డ్రైనేజ్ కాలువల పరిశీలిస్తున్న ఎంపీడీవో

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని గౌనీతిమ్మేపల్లి హరిజనవాడ (ఎస్సీ కాలనీ)లో నెలరోజులుగా కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలోని వరుసకు ఇద్దరు అన్నదమ్ముల మధ్య వ్యక్తిగత వివాదాల కారణంగా కాలనీ ఎదురుగా నిర్మించిన డ్రైనేజ్ కాలువను మట్టితో పూడ్చివేయడం స్థానికులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. డ్రైనేజ్ మూసుకుపోవడంతో మురుగునీరు వీధుల్లోకి చేరి ప్రజలకు అసౌకర్యం కలిగింది. కాలనీ వాసులు పలుమార్లు సెక్రటరీ, విఆర్ఓలకు తెలియజేసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ విషయాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి సోమవారం ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తక్షణం పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ల బృందంతో డ్రైనేజ్ కాలువలోని పూడికలు తీయించి సమస్యను పరిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

జిల్లాలో అవగాహన ర్యాలీలు

చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవ సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, చూడ చైర్పర్సన్ కటారి హేమలత, సీనియర్ సివిల్ జడ్జి భారతి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిటి.సుధారాణి , డిసిహెచ్ఎస్ పద్మాంజలి, అపోలో సూపరింటెండెంట్ రంగనాథం పాల్గొన్నారు. ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ యువత ఎయిడ్స్పై అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని అన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ నుండి గాంధీ సర్కిల్ వరుకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

చిత్తూరు కళాశాల (స్వయంప్రతిపత్తి) విద్యార్థులు ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జీవన్జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.రామ్మూర్తి, డాక్టర్ ఎం. తేజోమూర్తి పాల్గొన్నారు. అలాగే నరసింగరాయనిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ర్యాలీ చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత మానవహారం, ప్రతిజ్ఞ చేయించారు.

సోమల: సమాజంలో ఎయిడ్స్ వ్యాధి లేకుండా ఎయిడ్స్ రహిత సమాజ నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పలువురు అన్నారు. సోమల, పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, సదుం సిహెచ్సి ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అధ్యాపకులు సోమవారం ఎయిడ్స్ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి ఫ్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. బస్టాండ్ కూడళ్లలో ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది అధ్యాపకులు ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రొంపిచర్ల : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్, సిబ్బందితో కలిసి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. సిహెచ్ఓ అమ్మాణి, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, ఎంఎల్హెచ్పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొడదామని ఎయిడ్స్పై ఆరిమాకులపల్లి వైద్యాధికారి డాక్టర్ బాలాజీ చరణ్ ప్రజలకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ ఎయిడ్స్డే సందర్భంగా గంగమ్మ గుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఆరిమాకులపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలాజీ చరణ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు కళావతి ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఝాన్సీ రాణి, శ్రీనివాస్ శోభా, యమున పాల్గొన్నారు.

ఎస్ఆర్పురంలో..

గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కుప్పం నర్సింగ్ కళాశాల నుండి రిసోర్స్ పర్సన్లుగా విచ్చేసిన డాక్టర్ మమత, డాక్టర్ భాగ్యలక్ష్మిలు విద్యార్థులకు ఎయిడ్స్పై అపోహలు, వివక్ష వలన బాధితులు కష్టాలను వివరించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయవర్ధిని, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జయలలిత, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శైలమ్మ, డాక్టర్ హేమలత, డాక్టర్ సరస్వతి పాల్గొన్నారు.

గంగవరం: గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యులు డాక్టర్ ఎన్ లహరి ఆధ్వర్యంలో "ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం" సందర్భంగా ర్యాలీ నిర్వహించారు వైద్యులు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా వ్యాప్తి చెందుతుందో వాటి వల్ల జరుగు అనర్థాలను గురించి తెలిపారు ఎయిడ్స్ గురించి తెలుసుకోండి ఎయిడ్స్ నిరోధించండి నిర్భయంగా హెచ్ఐవి ఎయిడ్స్ గురించి చర్చించండి అనే నినాదంతో ర్యాలీ మరియు ప్రతిజ్ఞ నిర్వహించారు వీరి వెంట స్థానిక వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు

బంగారుపాళ్యం: నిశ్శబ్దాని విడండి హెచ్ఐవిని ప్రారదోలాలని తుంబకుప్పం ప్రాథమిక వైద్యాధికారి లోహిత చెంగల్ రాయలు అన్నారు. సోమవారం ప్రపంచ హెచ్ఐవి దినోత్సవం పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని పివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ వందన త్రిపాఠి ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్లు శిరీష, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పం: డాక్టర్ వైయస్సార్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మీ ప్రసన్న లత విద్యార్థులకు ఎయిడ్స్పై అవగాహన కల్పించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, వైఆర్సి యూనిట్, ఆర్ఆర్సి యూనిట్, డిఆర్సి యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

యాదమరి: ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, శ్రీనివాస్ మూర్తి, కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీపతి, సెల్వారాణి, సూపర్ వైజర్లు దుర్గా ప్రసన్న, భానుప్రియ, విష్ణు ప్రియా పాల్గొన్నారు.

కార్వేటినగరం: కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ క్లబ్ సంయుక్తంగా ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గం అని నినదిస్తూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులురెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్, యూత్ రెడ్ క్రాస్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు లతా, సుబ్బారావు, హరిబాబు పాల్గొన్నారు.

వి కోట: ప్రజలు ఎయిడ్స్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వీకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రధాన వైద్యాధికారి మురళి తెలిపారు. స్థానిక సిహెచ్ వైద్యశాల ప్రాంగణంలో సోమవారం వరల్డ్ ఎయిడ్స్ డేను పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రి వైద్యాధికారులు సల్మా, కల్పన, కిరణ్, అశ్విని, కౌన్సిలర్ రాజేష్, టీబీ సూపర్వైజర్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

యాదమరిలో..

కుప్పం: జ్ఞానమే ఎయిడ్స్కు ముందు అన్న సంకల్పంతో ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ సుభాష్ రాజా పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అన్ని పురస్కరించుకొని కుప్పంలో విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

పలమనేరు: పలమనేరు ఎస్విసిఆర్ ప్రభుత డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేసి, ఎయిడ్స్పూ అహవగాహన ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్, డాక్టర్ శశికళ, బాలాజీ, సురేష్ పాల్గొన్నారు.

ఐరాల: ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో ఎయిడ్స్పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ఓ ఆదిలక్ష్మి, సూపర్వైజర్ చిన్నమ్మ, మేల్ హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం పాల్గొన్నారు:

బైరెడ్డిపల్లి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పీహెచ్సీ సిబ్బంది, జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ అరుణ్కుమార్, డైరెక్ట్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కాంతమ్మ, పీహెచ్ఎం శమంతక, హెచ్ఎస్ తిరుమలమ్మ పాల్గొన్నారు.

వికోటలో..

IN THE COURT OF THE PRL., CIVIL JUDGE (JUNIOR DIVISION),CHITTOOR
I.A.NO. 488 OF 2024
O.S.NO. 348 OF 2018

Between:
Loka Agro Products rep., by its Proprietor R.Lokanatham ...Petitioner/Plaintiff
And:
Navyasri Fruit Products, rep., by it's Proprietor T.Usha Rani and another ....Respondents/ Defendants

NOTICE TO RESPONDENTS/ DEFENDANTS

To
R1. Navyasri Fruit products, rep., by it's Proprietor, T.Usha Rani,W/o T.Sekhar Reddy,
R2. T.Sekhar Reddy, S/o T.Narasimha Reddy,
Both are residing at Pedda Kalikiri Village,Chinna Kalikiri Post, Penumuru Mandal, Chittoor District.,
Sir, It is hereby brought to your notice that the above named Petitioner/ Plaintiff filed above suit. The suit is posted for your appearance of 05-12-2025, so that you are hereby ordered to appear before the Court on 05-12-2025 at about 10.30 A.M. either in person or through pleader and answer the said suit, failing which the matter will be heard and determined in your absence.
(B.O)

Sd/- C.K.RAGHU
Advocate for Petitioner/Plaintiff

మహారాజశ్రీ విజయవాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి
OS No.813/2024

Between:-
Canara Bank, Bharathi Nagar-II Branch, Vijayawada, Rep by it's Chief Manager, K.V.N.SriRama Chandra Murthy ...Plaintiff
And
Vangalapudi Babu Kasturi Bai, W/o Satya Narayana, R/o. D.No. 11-6G, NGO Colony, Putturu, Chittor District-517583.
...Defendant

పై నంబరు దావా మీపై వాది వారు రు 12,38,389-50 పైసలుకు మరియు వడ్డీ ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపకొనే నిమిత్తము ది.11-12-2025వ తేదిన ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయముగా గాని, లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలిజేయడమైనది.
విజయవాడ
28-11-2025

ఇట్లు
దాసు త్రివిక్రమవ్యాస్,
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
స్వామి స్ట్రీట్, గాంధి నగరం, విజయవాడ-520003,
సెల్ నెం.62814 51118

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION), PALAMANER
I.A.No.357 of 2024
O.S. No. 44 of 2014

Between :
G.M.Syamalamma...Petitioner/Plaintiff
And:
Krishnamurthy and 4 Others ... Respondents/Defendants

NOTICE TO RESPONDENT / DEFENDANT NO.4

To
Pravilaka D/o Krishnamoothy, Hindu, aged about 30 years, private employee,residing at Chowdepalle Village, V.Kota Post and Mandal, Chittoor District A.P .
Madam,
Whereas the above Petitioner/Plaintiff filed the above suit in OS No. 44 of 2014 , in I.A.No.357 of 2024 as the 4th Respondent/Defendant in the above I.A., and the same is posted on 30-12-2025 for your appearance before the said court, please be present at about 10.30 A.M on the said date either in person, or through an Advocate failing which, the matter will be decided in your absence/Exparte .

Sd/- (SRI D.JANARDHANA NAIDU)
Advocate , Chittoor ,Cell : 9440958395

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
E.A.No. 23 of 2025
....
E.P.No. 82 of 2016
O.S.No.91 of 2015

Between:
S.Subramanyam Chetty ..Petitioner/D.Hr.
And:
V.N. Krishna ...Respondent/JDr.

NOTICE TO THE RESPONDENT /JDR

To
V.N. Krishna, son of Narayanamandadi r/at High School Road, Mitta Indlu, Bommasamudram(Po), Gudipala Mandal,Chittoor District A.P.
Sir,
Please take notice that the above E.A.No. 23 of 2025 is posted to 05-01-2026 for your notice and appearance before the above said court. Please be present on the said date before the said court at 10-30 A.M. either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing Date: 05-01-2026

Sd/- Sri P.PRAKASH REDDY
Advocate , Chittoor

In The Court of the V Addl. District Judge, Tirupati
O.S.No. 43 / 2014

C.M.Venkatesan & Others ...Plaintiffs
Vs.
C.R.Ramesh & Others ...Defendants

Summons to Defendant Nos. 26 and 27

D-26) Guraka Mohan, S/O. Late. Chengalraya, Back side of Vedavyasa School, MSM Nagar, Puttur, Tirupati Dist.,
D-27) Mooga Ramana Reddy, S/O. Late. Narasimha Reddy, Munireddigaripalli Vill., Devalampet Panchayat, Pulicherla Mandal, Chittoor Dist.,
The plaintiffs have filed the above suit for partition of suit schedule properties. If you have got any objection you may appear before the above court at 10-30 A.M. on 15-12-2025 in person or through your counsel and file your objections. If you fail to do so, the matter will be decided exparte.
By Order of the Court
U.LAKSHMANACHARI
U.RAJASEKHAR
Advocates, Tirupati. Cell: 9848217205

In The Court of the V Addl. District Judge, Tirupati
I.A.No. 133 / 2024, O.S.No. 43 / 2014

C.M.Venkatesan & Others ...Petitioners/Plaintiffs
Vs.
C.R.Ramesh & Others ...Respondents/Defendants

Notice to Respondent Nos. 26 and 27

R-26) Guraka Mohan, S/O. Late. Chengalraya, Back side of Vedavyasa School, MSM Nagar, Puttur, Tirupati Dist.,
R-27) Mooga Ramana Reddy, S/O. Late. Narasimha Reddy, Munireddigaripalli Vill., Devalampet Panchayat, Pulicherla Mandal, Chittoor Dist.,
Petitioners have filed petition in the above matter. If you have got any objection you may appear before this Court at 10.30 A.M. on 15th day of December, 2025 either in person or through an Advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.
By Order of the Court
U.LAKSHMANACHARI
U.RAJASEKHAR
Advocates, Tirupati. Cell: 9848217205